

# స్వర్గసీమ

'సౌభద్ర'

"రాణోయ్. మాపాపాయిని చూపిపోదు గాని" అన్నాడు సూర్యనారాయణ, మిత్రుడు మధుసూదనరావుతో.

ఇద్దరూ యింట్లోకి వెళ్ళారు. ఒకస్త్రీ పాపాయిని ఉయ్యాలలో ఊపుతూవుంది.

"కమల యింకా ఆఫీసునుంచి రాలేదా వెంకాయమ్మ గారూ?" కుర్చీ మీద కూర్చుని బూట్లు విప్పుకుంటూ అడిగాడు సూర్యనారాయణ.

"వచ్చి క్లబ్బుకు వెళ్ళారండి."

వెంకాయమ్మ వైపొకసారి చూసి, ఉయ్యాలలో పాపాయిమీద దృష్టి నిల్పాడు మధు. పాపాయి నోట్లో పాల పీకవుంది. వెంట్రుకలులేని తల. పచ్చని పండువంటి శరీరం. భగవంతుడి ప్రతిరూపం - పసికందును చూస్తే ముద్దువేసింది మధుకి.

"పోతపాలా?"

"అవునోయ్. తల్లిపాలు లేకకాదు కాని మా కమల కిష్టంలేకపోయింది. దాని ఆరోగ్యం చెడిపోతుందేమోనని భయపడింది. 'సరేలే'అని గాన్నె పాలు పోయిస్తున్నా." తన భార్యమీద వున్న ప్రేమ సూర్యనారాయణ తృప్తిగా ప్రకటించాడు.

ఫ్లాస్కులో కాఫీ కప్పు
నారాయణ కొకటి, మధుకొ
వెంకాయమ్మగారు. ఇంట్లో
పనులు చూసుకొనే వారి
గారు.

"అమ్మగారికి అరటికాయ
సన్నగా తరిగి నూనెలో వేయ
కేమన్నా. కావలిస్తే వచ్చి
క్కని చేయమన్నారు."
కాఫీకప్పులు తీస్తూ అడిగింది.

"వాకూ అరటికాయ వే
టుంది. అదే చెయ్యండి."

మిత్రులిద్దరూ బయటకు వ
దేరారు. సూర్యనారాయణ,
రావు ఒకే ఆఫీసులో గుమాస్తా
23 ఏళ్ళుంటాయి. కమల సూ
భార్య. మరొక ఆఫీసులో
ఇంటర్మీడియేటువరకూ చ
స్త్రీలక్లబ్బులో స్త్రీస్వాతంత్ర
అభివృద్ధికి అవలంబించవలసి
చిన చర్చలలో పాల్గొంటూ
ఆశయాలకు తగినట్లు చదువుకు
చేసుకున్నాడు సూర్యనారా
మధుకింకా పెళ్ళికాలేదు.
ప్రతికే సావకాశము చూసు

పోని సూర్య
యిచ్చింది
ంట, మిగతా
ంకాయమ్మ

ము క్క లు
టు. మీ
గ్యత క మ
శీ అయిన

మే బాగుం

రు బయలు
ధు మాదన
మధు వు
నారాయణ
నేస్తూవుంది.
అప్పారి
వ్యనికి, స్త్రీల
లు గురిం
పుంది. తన
కమల ని
గా.
స్వతంత్రంగా
పెళ్ళి చేసు

కోవటం అతనివుద్దేశం. ఇప్పుడతను స్వతంత్రుడివి. తండ్రివద్దనుంచి అర్జెంటు ఉత్తరం వచ్చింది. మేనకోడలు పద్మతో తన పెళ్ళి నిశ్చయమైనదని. ఈ ఆలోచనలలో మధు కొన్ని సంవత్సరాల ముందు కెళ్ళాడు—సంసారం, పిల్లలు-ఉద్యోగం-డబ్బు సరిపోక పోవటం—అప్పులు—పిల్లల పెళ్ళిళ్ళు—కాలేజీ చదువులు-డబ్బు ప్రట్టక, యిచ్చిన వాళ్ళు నడివీధిలో నిలవేసి అడిగి-మామూలు మధ్యతరగతిమనజీవి బ్రతుకును తలపోశాడు మధు. మేనమామ కూతురన్నమాటే కానితను దూరంగా చదవటంవల్ల పద్మని చూసిచాలా సంవత్సరాలయ్యింది. వయసొచ్చిన తర్వాత చూడనేలేదు. అందువల్ల రాబోయే భార్య అభిరుచులేమిటో తదనుగుణంగా తను మసలగలడో లేడో—ఇవన్నీ ఆలోచనల్లో దొర్లించుకుంటూ నడుస్తున్నాడుమధు. మధు మౌనానికి కారణం తెలియలేదు సూర్యనారాయణకి.

"ఏమి టాలోచిస్తున్నావు?" అని మధు ఆలోచనల కంతరాయం కల్పించాడు.

"ఏం లేదు. ఇవేళ మా నాన్నగారి వద్దనుంచి ఉత్తరం వచ్చింది. పెళ్ళి నిశ్చయమయ్యిందని."

"రైటో. అయితే మాకు తగిలిందన్నమాట డిన్నరు. కట్నమెంత? పిల్ల చదువుకున్న దేనా?"

"కట్నాల ఆశ మా యింట్లో లేదు. మేనరికం. మూడవఫారంవరకూ చెప్పించాడు మామయ్య అంతే."

"అబ్బే-మేనరికం కాబట్టి నేనేమీ అనలేక పోతున్నానుగాని, నన్నడిగితే చదువుకొని పిల్లని చేసుకోమని నేను సలహా యివ్వనోయ్. మా కమల చూడు బాగా చదువుకుంది. నాకు అసలే సంసార బాధ లేకుండా సంపాదించి పెడుతోంది. నాకు ఆశ్చర్యం వేస్తుంది మధూ! కొన్ని విషయాలలో నన్ను కాపీస్తుంది సుమా!..." ఇంకా ఏదో చెప్పబోతున్న సూర్యనారాయణ నాపి—,

"ఏమనుకోకు బ్రదర్. నాకిది నచ్చదు. తల్లిస్తన్యం నోచుకోనిపాప మీయింట్లో వున్నాడు. ఇంటి విషయాలు సరిగా చూసుకోలేని స్త్రీ వీధులో ఉద్యోగం చేయనూ వచ్చు. తన భర్తని నిర్లక్ష్యం చేయనూ వచ్చు. నేను నీ భార్యని వ్యక్తిగతంగా విమర్శించటం లేదు. ఆమె నా సోదరిలాటిది. కాని మనం యిలాంటి విషయాలు మాట్లాడవద్దు." అన్నాడు మధు.

సూర్యనారాయణముఖం వివర్ణమయ్యింది. ఇలా అతని మనసు అప్పుడప్పుడు మధు వాదించే పద్ధతుల వైపే మొగ్గుతూవుంటుంది. సంఘంలో స్త్రీయొక్క స్థానం గురించి కమలతో వాదన వేసుకుని ఎడమొగం, పెడమొగం పర్యంతం వచ్చాక విరమించే వాడతడు. అక్కడనుంచి వాళ్ళిద్దరి ప్రేమలకి మధ్య రెండురోజులపాటూ పెద్దగోడ లేచేది.


సూర్యనారాయణ యింటికి వచ్చేప్పటికి కమల యింకా రాలేదు.

"మీకు వడ్డించమన్నారాబాబూ!" అని అడిగింది వెంకాయమ్మ.

"కంగారులేదు. కమల వచ్చిన తర్వాత తింటాను" అన్నాడు. వెంకాయమ్మ వడిలో గ్లాక్సోపాలు త్రాగుతున్న పసిపాపను చూశాడు. మధు చెప్పినది నిజమే! పిల్లవాడికి పాలివ్వటానికి జంకేతల్లికి ప్రేమ యెక్కడనుంచి వస్తుంది. కాని కమలకి బాబంటే చాలా ముద్దు! ఆ విషయం తనకి తెలుసు. ఈ ఆలోచనతో కే'దాటిపోయింది. చెంగు పరచుకొని గోడ వార వెంకాయమ్మ నడుం వాల్చింది. పడకకుర్చీలో పడుకుని వాసాల వంక చూస్తూ కాలాన్ని ఖర్చు పెడుతున్నాడు సూర్యనారాయణ.

ఇంతసేపటి దాకా క్లబ్బులో ఎందుకు? నాయకులు, వినాయకులు ముచ్చటించుకుంటున్నారు. దేశంగురించి ఇంజనీర్లు, ఐ. సి. యస్. ఆఫీసర్లు అంచనాలు తప్పుతున్నాయి. ప్రాజెక్టులు, ఖర్చులుగురించి— అల్లాంటిది అర్ధరాత్రి దాకా క్లబ్బులో వీళ్ళు చర్చించి సాధించేదేమిటి?' ఈ ఆలోచనలతో ఎప్పుడో నిద్రపట్టిందతనికి—

అది పెద్దఅడవి, పెరిగినజుట్టు, గడ్డం పెరిగిన చుట్టూకొన్న ఆకులు కట్టుకొని ఆచ్చాదనం లేని శరీరంతో మానవుడు ఆకల్యంతో తిరుగుతున్నాడు. ఆ అనాగరికుని కాక వేసింది. చేతికందినరాయితో పొదలోంచి తొంగిచూస్తున్న కుందేలును తిమ్మద కొట్టాడు. దాన్ని తీసుకుని కొరికాడు. నోటికి కసహ్యంగా తోచింది. ఏపుగా పెరిగిన గోళ్ళతో చర్మం ఒలిచాడు. దాన్నంత కాలరక్తాన్ని మామిడిపండు



# స్వర్గసీమ

ఉన్నాడు. పచ్చిమాంసం తృప్తిగా భుజించి ఉద్యాన్ధ శయనించుచున్నాడు. గమ్యం తెలియకుండా తిరగడం సాగించాడు. మబ్బులు కమ్మాయి. హోరున వర్షం కురుస్తోంది. జల్లులు ముల్లులా పొడుస్తున్నాయి శరీరాన్ని. ఒక చెట్టుకిందకు పోయి నుంచున్నాడు. అ చెట్టుకిందే వీనిమాదిరే ఒక స్త్రీ కనపడింది. ఏవో చేతితో సంజ్ఞలు చేస్తూ, నాలిక తిరిగినంతవరకూ అస్పష్టమైనధ్వనులు చేస్తూ, భావప్రకటన చేసుకున్నారిద్దరూ.

అడవిలో జంతువుల్ని సులభంగా చంపి ఆహారం సంపాదించేందుకు వీలుగా రాతిని సూదిగా పొడుగుగా చెక్కాడు మానవుడు. ఎండ వానలను తప్పించుకోవటానికి వీలుగా గుహల్లో నివసించారు వారిద్దరూ. ఆహారం కోసం చంపిన పెద్ద జంతువుల ఎండిన చర్మం కప్పుకోవటంతో చలిబాధనుంచి విముక్తులయ్యారు.—ఇది సృష్టి ప్రాథమిక దశ.

క్రమంగా మానవుడికి గృహనిర్మాణం, వస్త్రాలు నేయటం తెలిశాయి. నాలుకులా (తెగ) లేర్పడాయి. బ్రాహ్మణుడు భావి సౌభాగ్యానికి వేదము లుచ్చరిస్తూ, క్షత్రియులు తమ శౌర్యంతో జనపదాల్ని శత్రువులనుండి రక్షిస్తూ, వైశ్యులు నిత్యజీవితావసర వస్తువుల్ని జనులకు సమకూరుస్తూ, శూద్రులు కాయకష్టంతో వ్యవసాయంచేసి ధాన్యాదులు పండిస్తూ వ్యవహరించేవారు. వృత్తుల్నిబట్టే కుల విభజన జరిగింది. అంటరానితనం వుండేదికాదు. భోజనాదులం దరమర లుండేవికావు. స్త్రీ పురుషునితో సమంగా హక్కు కలిగి వుండేది. గృహకృత్యాలలో ప్రతినిత్యం ఆమె ఆసరా పురుషుని కవసరమయ్యేది. స్త్రీ విద్యావతి యైనందువల్ల పిల్లల చదువు సంధ్యలు, ఆలన పాలనలు చక్కగా జరిగేవి. స్త్రీకి సంఘంలో ఉన్నతమైన స్థానం వుండేది. పరస్త్రీ పరాఙ్ముఖత్వం పురుషులలో తోచేది. స్త్రీని పాపచింతతో చూచినా, దుష్క్రియకు ప్రోద్బలంచేసినా శిక్షపడేది.

* * *

కళాశాల విద్యార్థినులు బయటికి వస్తుంటే విద్యార్థులు వెనకపడుతున్నారు. అమ్మాయీమణుల వీపులు పమిటతో పూర్తిగా కప్పకపోవటం వల్ల జాకెట్టులోనుండి గోచరించె బాడీలు చూసి తన్మయులౌతున్నారు విద్యార్థులు. పమిట శాఖ్యత ఎలాటిదైనా ఒకరొమ్ము బయటి ప్రపంచానికి వదిలి, తమకృతక సౌందర్యంతో ఉన్మత్తులయ్యే విద్యార్థుల్ని క్రీగంట చూస్తూ హావభావచేష్టల్ని ద్విగుణం చేస్తూ నడుస్తున్నారు విద్యార్థినులు.

సూర్యనారాయణకి కమల లేపటంతో మెలకువ వచ్చింది.

"ఇదేమిటండీ, కుర్చీలో పడుకున్నారూ? చమటతో ఒళ్ళంతా తడిసిపోయింది చూశారా? భోజనం చేశారా?"

"లేదు" అన్నాడు సూర్యనారాయణ కల నెమరుకు తెచ్చుకుంటూ.

"నాకోసం మీ రెందుకండీ కూర్చోవటం. ఈ వేళ 'మహిళల ఉన్నతికి మార్గాలు' అనే విషయం చర్చిస్తూ కూర్చున్నాం. పోనీ వచ్చేదామనుకుంటే వదిలిపెట్టలేదు వాళ్ళంతా."

"పోనీలే యిప్పుడేం వచ్చింది. నీతో కలిసి తిందామని కూర్చున్నాను."

వెంకాయమ్మ వడ్డిస్తోంది. కమల, సూర్యనారాయణ భోజనానికి కూర్చున్నారు.

"కమలా! ఒక ప్రశ్న వేస్తాను. జవాబు చెపావా?"

"వెయ్యండి ప్రయత్నిస్తాను."

"నాగరికత అంటే ఏమిటి?"

"అబ్బో చాలా చెప్పాలి. అయినా మీకు తెలియకే అడిగారా యీప్రశ్న?"

"నాకిప్పుడొక కలవచ్చింది. దానిని బట్టి నేను గ్రహించినదిది—వ్యక్తి ప్రకృతిలో ఉన్న వస్తువుల్ని తన భుక్తికి, నివాసానికి, ధరించేబట్టకి, అంటే—అవసరాలకి వీలుగా మార్చుకుని ఉపయోగించుకుంటాడు. ఇదే సృష్టి ప్రారంభంనుంచి అభివృద్ధిచెంది అభిరుచుల్ని బట్టి అనేక విధాలుగా మారింది-- ఏమంటావు?"

"కావచ్చు కాని మీ ఉద్దేశం...?"

"నా ఉద్దేశం,...ఈ మూడు అవసరాలకూ తప్పించి చేసేపనులు ఏదో స్వార్థం, దర్పం వెలగబెట్టుకోటానికి చేసేవని నా భావం."

"నాకు కొంచెం విపులంగా—"

"చెప్పాలా? అయితే విను—రోజంతా కష్టపడి పనిచేసినపుడు విశ్రాంతి అవసరమే—కాని మీరు స్త్రీలను గురించి చేసే ప్రసంగాలు, అభివృద్ధికి అవతరింపజేసే ప్రణాళికలు—ఎన్నికలలో పదవుల కోసం, స్వప్రయోజన సాధనకోసం, స్వజనోద్ధరణంకోసం ప్రస్తుత రాజకీయ నాయకులు వేదికలమీద అరచే అరుపులతో సమానం. అదుగో అప్పుడే నీకు కోపం వస్తోంది. కోపం నీఒక్కతె సొత్తేకాదు. నే చెప్పేది పూర్తిగా వినకుండా—"

"హుం. కోపం. సాయంత్రందాకా ఆఫీసుఫైళ్ళలో మగ్గియింటికొచ్చి బూజుపటిన సిద్ధాంతాలను గురించి ఆలోచించటం తెలిసిన మీకు—మారుతున్న కాలాని కనుగుణంగా, మణచిపెట్టిన మా హక్కుల్ని పురస్కరించుకుంటూ, భారతావనికి నవ్య మహిళా సేవాసమాజాలద్వారా విభూషలుగా మారుతున్న మమ్మల్ని చూస్తే యీసడింపు, తప్పుడు భావాలు వుండటం సహజం. యుగయుగాలుగా మీకు దాసీలుగా పడివున్నాము. మీరు క్రూరంగా హింసించినా పరలోకంలో ఉన్నదనుకొన్న పుణ్యమనే పరమార్థంకోసం పతిసేవికలుగా వున్నాం. అందువల్ల మేమావిధంగా ప్రవర్తించడం మా విధి అని మీరనుకొని, మీ కట్టుబాట్ల కత్తులబోనులో యిరికించారు ఈనాటికి మీ నీతిబోధలు, పుక్కిటి పురాణాలు మూలపెట్టవలసిన అవసరం కలిగించామని మర్చిపోకండి...మీకిష్టంలేకపోతే ఆ విషయం పటించుకోకండి అంతేకాని నాకు హితబోధ చేయనక్కరేదు."

"సంతోషం. ఇంట్లో వంటవండుకోవడానికి ఒళ్ళు బద్ధకమైన నువ్వు వీధిలో రాణించగలవని నాకు నమ్మకం లేదు. భర్తతో అనుకూలదాంపత్యం చేయచేతకాని నీవు, ఆఫీసులో అధికారుల దృష్టిలో సరిగా చూడబడతావని నేననుకోలేను. అమాయకుడైన పసికందును పాలిచ్చి తృప్తిపరచలేని నీవు కోట్లాది వ్యక్తుల్ని సంతోషపెట్టగలవనీ అనుకోను. కళ్ళువిప్పి ఒకసారిచూస్తే మన సంసారం విశ్వరూపం కనిపిస్తుంది. ఇద్దరం సంపాదిస్తున్నాం—నెలకెంత నిలవ వేయగలుగుతున్నాం? ప్రతినెలా యిద్దరం సంపాదిస్తున్నా అప్పు చేయాల్సిన అవసరం ఎందుకు కలగాలి? మన కాళ్ళపై మనం నిలబడలేనప్పుడు పరుల భారం వహించగలమని నువ్వెలా అనుకుంటున్నావు? కమలా! మీ స్త్రీ ఉద్యమం అంటె నాకు సానుభూతి లేకపోలేదు. కాని నేల విడిచి సాము చేయడం మంచిదికాదని నా అభిప్రాయం."

సగంలో తింటున్న అన్నం వదిలేసి "ఛీ, ఒకరికి భారం కాకపోయినా జీవితానికి సుఖంలేదు." అంటూ కమల లేచిపోయింది. వెంకాయమ్మ నిర్ఘాంతపోయి నిలబడింది. సూర్యనారాయణ కూడా భోజనం పూర్తికాకుండా కంచంలో చెయ్యి కడుక్కుని వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి దంపతులిద్దరూ కంటిమీద కునుకు లేకుండానే గడిపారు.

* * *

వివాహం. తదితర తంతులు, పూర్తయాక పద్మని వెంటపెట్టుకొని వచ్చేశాడు మధు. హృద్యమైన పదార్థాల నారగించటంవల్ల హోటలు జీవితం మరచాడు మధు.

ఆ రోజు మధు ఆఫీసుకు వెళ్ళేప్పుడు,

"ఏమండీ రంగుదారాలు తెచ్చి పెట్టండి

(48-వ పేజీ చూడండి)

# ★ స్వర్గసీమ ★

(30 వ పేజీ తరువాయి)

సాయంత్రం వచ్చేప్పుడు."

అంది పద్మ. ఒకసారి పద్మ ముఖంవైపు అదోలా (ఇంక యిలా ప్రాణాలు తీసుంది కాబోలురా అర్ధాంగి అని) చూసి ఆఫీసుకి వెళ్ళిపోయాడు మధు.

వాళ్ళుండేది మూడుగదుల వాటా. వాసాలకి బూజుపట్టి యిల్లంతా అసహ్యంగా వుంది. వీధి గదిలో వున్న డ్రాయరు, కుర్చీలు చక్కగా అమర్చి ఆఫీసుగదిలా మార్చి, బూజు దులిపి అవసరమైనవి, అందమైనవి రెండుమూడు ఫోటోలు తగిలించింది. మధ్యగదిలో వున్న మంచాలకి దోమతెర తీసి వేసింది. ఒంటరి జీవితంలో మధు శరీరంక్రింద చిరకాలం నలిగి కురూపం వచ్చిన దుప్పటిని తీసి మరొక తెల్లనిదుప్పటి వేసింది పనిమనిషి సహాయంతో వంటయింట్లో గోడకి బల్ల ఒకటి మేకు బందిచేసి పాత్రసామాను సర్దింది. ఆఫీసు గదిలో వున్న మధు పుస్తకాలు షెల్ఫులో అమర్చింది. అందమైన డిజైను వేసి స్వయంగా అల్లిన టేబుల్ క్లాత్ వేసింది. ఆ పగలంతా పనిమనిషి సహాయంతో యిల్లంతా ఒక క్రమంలో ఏర్పాటుచేసింది పద్మ.

సాయంత్రం మధు రంగుదారాలు కొని సూర్యనారాయణ ఇంటి మెట్లెక్కుతూ లోపల మాటలు వినిపించి ఆగాడు.

"మధు భార్యని తీసుకువచ్చాడట. ఒకసారి వెళ్ళి చూసిరారాదూ?" మధ్యాహ్నం అంతా సెలవుపెట్టి యింటివద్ద కూర్చున్న సూర్యనారాయణ కమలతో అన్నాడు.

"ఎందుకులెండి, మీరు చెప్పినదానినిబట్టి మధు, తనపాటికి వంతపాడే పశువుని కట్టుకున్నాడని తోస్తోంది."

"నీ మనసులో ఎలావున్నా ఒకసారి వెళ్ళిచూడటం మంచిది. పెళ్ళికికూడా నేనొక్కణ్ణే వెళ్ళాను. నువ్వు రానందుకు అతనెంత బాధపడ్డాడో తెలుసా?"

"సరేకాని, చాలా బాగుందా ఆ అమ్మాయి?"

"ఏమో. అందంగా వుందో లేదో నే చెప్పేదానినిబట్టి ఊహించు—ఆ అమ్మాయి ముఖానికి రంగుకోసం, మెరుపుకోసం పౌడర్లూ, స్నోలూ అవుసరంలేదు లిప్ సిక్ రాయకుండానే ఆమె పెదవులు ఎఱ్ఱగా వుంటాయి."

"ఇదంతా ఎందుకూ? ఆ అమ్మాయి అప్సరస అనండి."

"అదింకా తక్కువపదమే అంటాను."

"అతిలోక సుందరిఅంటే."

"ఓ మాదిరిగా పరవాలేదు."

"మధు మాటెలావున్నా ముందు ఆ అమ్మాయి మీకు బాగా నచ్చినట్టుందే... మొత్తంమీద ఆ అమ్మాయి ఒక అందమైన పశువన్నమాట." అని ముగించింది కమల నిర్లక్ష్యంగా నవ్వుతూ.

ఇంక మాటలు వినడానికిష్టంలేక వెనక్కు తిరిగివచ్చేశాడు మధు. వంటచేస్తున్న పద్మ చప్పుడు వినివచ్చి తలుపుతీసింది. మధు ముఖం కొంచెం కోపంగా వుండటం చూసి రంగుదారా లడగకుండా లోపలికి వెళ్ళింది పద్మ. గబ్బిలాలకంపు వదలగొట్టడానికి వెలిగించిన అగరువాసనగదిలో అడుగు పెట్టగానే ఆహ్లాదంకలుగజేసింది మధుకి. మారిపోయిన గృహపరిస్థితిని విస్తుపోయి పడకకుర్చీలో కూర్చునిచూస్తూ వుండిపోయాడు.

పద్మవచ్చి చిరునవ్వుతో "బట్టలుమార్చుకొని కాళ్ళుకడుక్కోండి" అంది.

"చిత్తం. ఆజ్ఞ" అన్నాడు మధు కుర్చీలోంచి లేస్తూ. కాళ్ళు కడుక్కునివచ్చి వాలుకుర్చీలో విశ్రమించి ఆలోచించటం మొదలుపెట్టాడు—'పద్మని ఎంత అపార్థం చేసుకుంది కమల! బాధ్యత గుర్తించిన స్త్రీ! ఒళ్ళుదాచుకోని వనిత! పద్మ తనభార్య కావటం తన అదృష్టం. లేకపోతే తనపాట్లు సూర్యనారాయణమాదిరే ఉండేది.

కాఫీ పట్టుకువచ్చింది పద్మ. కాఫీ త్రాగుతూ పద్మవైపు నవ్వుతూ చూస్తూ "ఏమిటి పద్మా! ఇంటివికారం వదలగొట్టేసినట్టున్నావు?" అన్నాడు. చిరుసిగ్గుతో తలవంచుకుని లోపలికి వెళ్ళింది. భర్త తన నిర్వాహకత్వానికి మురిసి, మెచ్చుకున్నాడు. అంతకంటె ఏంకావాలి తనకు! ప్రొద్దుటినుంచి పడినశ్రమ కనపడటం లేదిప్పుడు—ఆమెహృదయం తృప్తిపడింది.

రాత్రిభోజనం అయినతర్వాత మధు మంచంమీద పడుకుని భారతిలో 'చరణదాసులు' నేకథ చదువుతున్నాడు. ఇంటిపనులు ముగించుకుని వచ్చింది పద్మ.

"ఈ పుస్తకం చదివావా?" అన్నాడు మధు.

చదివానని తలవూపింది పద్మ.

"చరణదాసుల్లో భర్తని భార్య 'ఒరేయ్' అని పిలవచ్చని రచయిత భావించాడు. నువ్వేమంటావు?" అన్నాడు మధు.

"నేనేమీ అనను." అంది పద్మ మనసు భావాన్ని కప్పిపుచ్చుతూ.

"పరవాలేదు చెప్పు మీ ఆయనని ఒరే అనొద్దులే అన్నాడు నవ్వుతూ మధు.

"రచయిత ఉద్దేశం భర్త భార్యని ఒసేయ్ అని పిలిచినప్పుడు భార్య భర్తని ఒరేయ్ అని సంబోధించవచ్చని అయినా కాకపోయినా భర్త ఎలాంటి గౌరవం యివ్వబడుతున్నాడో భార్య అదే విలువను భర్త నుండి పొంద దగినదని కావచ్చు. ఆత్మీయత లోపించినప్పుడు సంబోధనలో తేనెల్లు కురిసినా వ్యర్థమే అంది భిడియంతో.

తనభార్య విజ్ఞత మధుగ్రహించి సంతోషించాడు.

"నిజం పద్మా! భార్యాభర్తలది విచిత్ర స్నేహం. ఉభయులూ కలిసి కష్టాలు సుఖాలు ధైర్యంతో ఎదుర్కొంటూ జీవితం గడపాలి. నేను నీకు ఒక విషయం చెప్పదలచాను. నువ్వు యిక్కడకు రాకముందు నీకు కొన్ని జాగ్రతలు చెప్పాలనుకొన్నాను కాని యివేమీ అవసరంలేదని గ్రహించాను. మా స్నేహితుని భార్య—కమల అనేపేరుగల ఆమె రావచ్చు. సంస్కరణాభిలాషి. చదువుకున్నది. భర్తను గూడా సరిదిద్దు మనస్తత్వం గలది. తగిన మర్యాద చెయ్యి. నీకు నేనేమీ ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పలేను ఒక్కటి తప్ప—నాదన్నది ప్రతీది నీది నీకు మన సంసారంలోని అన్ని విషయాల్లోనూ సర్వహక్కులు వున్నాయి అంతే అన్నాడు మధు

భర్తకి తనపైన ఏర్పడిన సద్భావానికి భగవంతునికి ధన్యవాదాలర్పించింది పద్మ.

---

# నిజానిజాలు

ఇంతకాలం బతికి నేర్చుకున్న పాఠం యిది డబ్బువున్నంత మాత్రాన సుఖం రాదు. చాలామంది అలాగే అనుకుంటారు. అంటే అందరు ధనవంతులు మనోవ్యాధులతో బాధపడుతూ ఆనందానికి దూరంగా వుంటున్నారని కాదు నేననేది. ఆనందమనేది ఆత్మలో వుంటుంది-నిజానికి మీకేం లోటు? ఒకరొకరు అర్థంచేసుకున్నారు. హాయిగా వున్నారు. మరి నాబతుకు?

ఈసారి మాలతి దుఃఖాన్ని ఆపుకోలేక వెక్కివెక్కి ఏడ్చింది. చాలాసేపటివరకు ఆ గదిలో టక్కుటక్కుమనే గోడగడియారం చప్పుడు తప్పించి మరేధ్వని లేదు.

ఆ సాయంత్రం.

శివరావు ఆఫీసునుంచి రాగానే సరస్వతి చిరునవ్వులు చిలికింది.

'నన్ను క్షమించరూ!' అంది.

'దేనికి? నువేం తప్పుచేయలేదుగా! ఓ! మర్చిపోయాను. మాలతి ముందుగానే చెప్పిందిగా! నువ్వు అమాయకురాలివని.' అంటూ పకపకనవ్వుతూ బుగ్గగిల్లబోయాడు. కాని రామం లేడిలా చెంగునగంతుతూ, పానకంలో పుడకలా అప్పుడే 'రావాలి??

★

# ★ దగాపడిన తమ్ముడు ★

(48-వ పేజీ తరువాయి)

పడేవాళ్ళేనా? లేదా అంటే మీటింగుకెందుకొస్తారు? అరె — అదిగో తన బాబుగన ఉన్న జేబుదొంగ — వీడినుంచే తనూ దొంగతనానికి వెళ్ళాడు! ఎంతగట్టిగా అరుస్తున్నాడో? ప్రజలలో ఆ కోలాహలము— తానెప్పుడూ యిలాంటిది చూడలేదు. ప్రజలలో యింత వుత్సాహం ఉంది. తనకెందుకు లేకపోవాలా.........ఒక మనిషి సన్నంగా పీలగా ఉన్నాడు. గాలేస్తే ఎగిరిపోతాడేమో? సభావేదిక యొక్క పరికి జయజయధ్వానాలు మ్రోగాయి! పుల్లయ్య జై కొట్టాడు. తండ్రిని చూచి కొడుకు గొంతుక తెగిపోయినట్లు అరిచాడు—

తన ప్రక్కనున్న అన్న అన్నాడు "ఓరన్నా! సత్తెం ఏనాటికైనా జయిస్తాది. ఈ పెద్దోళ్ళందరు ఆ దొరలకాలంలో బాగా మింగడం నేర్చారు. అలవాటైపోనాది మరి. పోతాదా? రోజుకో ధర - రోజుకో యుక్తితోని లోకాన్ని కాల్చేస్తున్నారు – వీళ్ళ ఆకి అడుగంటదా? అంతా మాయలోపడి గాని యీ యదవలంతా యెన్నాళ్లు బతుకుతారు. హరిశ్చంద్రుడు మారాజు - కష్టాలు, పడరానికష్టాలు పడ్డాడు. కాటి కాపరిగా మాలోడిదగ్గర పనిచేసాడు-కాని మారాజు సచ్చిపోనాడా? అది బతుకు గాని-నూసావా ఎలాగున్నాడో ఆ బాబు?"

పుల్లయ్య వింతగా చూసాడు. ఆ మనిషి మళ్లీ మాటలు పొదిగిస్తూ "న్యాయం యెటు పోతాది? యీ దోసుకున్నోల్లంతా సివరికి యీదిలోన కుక్కలాగ సచ్చిపోరా? యీ కుర్రోల్లు లేస్తన్నారు పైకి. ఈలలో ధర్మం, న్యాయం ఉన్నాది. పెడుగును కడిగేసి వదిలేస్తారు. ఇక ఆల ఆటలు సాగనివ్వరులే-విను ఆ బాబు మాటలు...!"

ఉపన్యాసకుడు 'చీపురు పుల్లలాగ ఉన్నాడు గాని గంగాప్రవాహంలా ఉపన్యాసం గంటకు పైగా ప్రవహింపజేసాడు. ఎన్నిసార్లో ప్రజలు కుతూహలంగా జయజయధ్వానాలు చేసారు. ఉద్రేకంతో కేకలు వేసారు. కూర్చున్నవాళ్ళు నరాలు పొంగి లేచి పోయి ముందుకురికారు. ప్రజారాజ్యం రాక ఏమౌతుందని సవాలుచేసాడు ఉపన్యాసకుడు. తన ధోరణిలో తన ఉనికినే మైమరచిపోయాడు. మీటింగు అయిపోయాక వోట్లుకోసం విజ్ఞప్తి జరిగింది. బ్రతుకుభారం మోయలేక గిజగిజ గింజుకొంటూ, జీవితంమీద, భావిమీద ఆశతో బ్రతుకున్న ప్రజానీకంలో ఆ ఉపన్యాసం కాసేపు గింగురుమని ఆ కష్టాల్ని తేలిక పరిచింది

ఈ చివర నిల్చొని వెళ్ళిపోతున్న ప్రజలనుద్దేశించి యెవడో యేవో చెప్పుతున్నాడు. ఎవరది? "అయ్యా! అడుగో బూచోడు!" అని మల్లు చూపించాడు. ఆ బూచోడే గొణుక్కొంటున్నాడు. "అమాయకుల్లారా!" ఒక్క నవ్వు నవ్వాడు. "వాడికి వసపోసి విడిచిపెట్టారు. కాని బుర్రలేదర్రా! వాడికి ఒక్కటే తెలుసు — దుయ్యబట్టడం! తిట్టే నాలుక మంచికీ తిడుతుంది చెడ్డకీ తిడుతుంది. వాడికి మనుష్యులపేర్లు తెలుసు కాని చరిత్రగతే వాడికి తెలీదు! మీ అమాయకుల కళ్లల్లో వాడి సగము తెలివితో దుమ్ముకొట్టున్నాడు" పకపక నవ్వుతూ "మీలో ఎందరు క్రాస్ వర్డు బ్రాకెట్లకోసం ప్రాకులాడరో చేతులెత్తండి? మీలో పెసపెద్ద కట్నాలు పుచ్చుకోకండా పెళ్లిచేసుకోలేని వాళ్లెందరో చేతులెత్తండి? ఎక్కడ్నుంచో సులభంగా వేలు వచ్చిపడిపోవాలని దురాశతో లేని వాళ్ళెందరో చెప్పండి? మీరంతా దురాశ అనే మాయలో చిక్కుకొని వాడి దబాయింపుల్లో పడిపోయారు! కాకపోతే అంతా మేజిక్‌లా అయిపోవాలంటాడు! వందయేళ్లనుంచి అంటిపెట్టుకున్నది ఒక్కరోజులో మార్చివేయమంటాడు? గాను గెద్దు ఒక్కసారి దుక్కిటెద్దు అయిపోతుందా? ఆ మాటలాడేవాడు పిచ్చివాడురా అబ్బాయిలూ!"

అలా వెళిపోతున్నవారు బూచోడువైపు చూచి హేళనగా పకపక నవ్వారు. బూచోడు మళ్ళీ గొణగడం ప్రారంభించాడు! "పిచ్చివాడు కాకపోతే—ప్రజలకు మరింత సంపాదించడానికి చేసే పోరాటంలో ఇదివరకు ఉన్న వాడినిపాడుచేసేమనే వాడిని ఇంకేం అనాలో తోచలేదు. ఉన్నది నాశనంచేయటం పనిగా పెట్టుకొనే స్వభావం గలవారు ముందుకు ఏదైనా ఎలా నిర్మించగలరో నాకు అర్థంకాకుండా ఉంది- సంతృప్తిగల ప్రజలలో అలాంటి ఎడతెగని ఆశలను రేకెత్తిస్తున్నాడు. అంటే వాళ్ల ఆశలు ఆకాశంమీదకు పంపించి-సంతృప్తిని మరచిపోనిస్తున్నాడు! అలాంటి వాళ్లకు నివ్వు రాజ్యానికివచ్చి ఎంత యిచ్చినా తృప్తి ఉండదు — నిజానికి అలాంటి రకంవాళ్లను నువ్వెప్పుడు సుఖపెట్టలేవు. నీ దుష్ప్రచారముతో వాళ్ల అసలైన సౌఖ్యాన్ని ఎందుకు కాల్చివేస్తావు. గోడకట్టినట్టు ఇటుకమీద యిటుకలా సౌఖ్యపరచే పనులుచేసావంటే సంతృప్తిగల మనిషే వర్ణించలేని సౌఖ్యాన్ని ఆనందాన్ని పొందుతాడు. అలాంటి మనుషులు హెచ్చున్న దేశమే శాంతి సౌఖ్యాలతో వర్ధిల్లి కలకాలం నిలుస్తుంది. మీకందరికీ కష్టంగా ఉంటుంది — నేనేమన్నా! నాయనలారా నేను బాధపడ్డానురా! ఒకరి బాధలు పంచుకోడానికి ప్రయత్నించిన వాడినిరా! ఏదైనా నాకు చెప్పటానిక్కా నాకు లేకపోతే యింకెవరికుంది? వినండి వినకపోండి? చూడండి ఈ రోజుల్లో యెన్ని కులాలు యెన్నిపార్టీలు - యెన్ని సంఘాలు! ఇలా సంఘాలుగా ఉండివీళ్లంతా వున్నంతగా పోలేద? ఒకరిమీద ఒకరికి అసహ్యము వ్యాపింపజేస్తున్నారు. మానవత్వంమీద అసహ్యాన్ని ప్రేరేపించడానిక్కా సంఘాలు ఒద్దునాయనా. నాదేశం, తలుచుకుంటుంటే యీ యుగసంధిలో యింత అధ్వాన్నం అయిందా అని ఏడుపొస్తుంది..."

ఇంకా ఎవరూ వినేవాళ్లు లేకపోయినా అలా మాటాడుతూనే కళ్లంట నీరు కారుస్తూ ముందుకు నడచిపోయాడు.

పుల్లయ్య ఇంటివేపు వుత్సాహముతో అడుగులువేసినా ఇల్లు దగ్గరౌతున్నకొద్దీ మళ్ళీ మనసులో ఈపూట కెలాగునని ఆందోళన రేగింది. ఆరాత్రి నీలి పారుగమ్మదగ్గర చోడిపిండి అప్పతెచ్చి అంబలికాయడంవల్ల గ్రాగాడు. ఆరాత్రి ఆలోచించి మరుచటి రోజు బజారులో తట్టపట్టుకొని కూలికివెళ్తే మంచిదనిపించింది. నిద్రపోయాడు.

[ఇంకావుంది]

---

ఎంతోమంది స్త్రీలు భర్తల నర్థం చేసుకోలేక, భర్తలు సత్పురుషులు కాక బాధపడటం తాను వింది. తనభర్త సద్గుణాల పుంజం. ఎదటివాళ్ళ మనస్తత్వం చిటికెలో గ్రహించే మేధావి. తమజీవితం నిష్కంటకమైన రాజబాటపై నడుస్తుంది. తన సంసారం స్వర్గసీమ.

—మిగతా వచ్చేవారం]

---

## అడిగి చెప్తా!

రామయ్య:- నెలాఖరయింది. చేతిలో దమ్మిడీ లేదు. పంతులుగారిని పదిరూపాయలడిగి తెమ్మంది నా భార్య.

పంతులు:- అయితే వుండు. ఇమ్మంటుందో, వద్దంటుందో మా ఆవిణ్ణి అడిగి వస్తాను.

—కొ. లక్ష్మీపతి.

# స్వర్గసీమ

'సౌభద్ర'

(గతసంచిక తరువాయి)

డోర్ కర్టెనుమీద రంగుదారా లల్లుతున్న పద్మ వీధిగదిలో అలికిడికి తలెత్తి చూసింది.

"నన్ను కమల అంటారు. మా ఆయనా మీ ఆయనా ఒకేఆఫీసులో పనిచేస్తున్నారు. మిమ్మల్నొకసారి చూచిపోదామని యింటికెళ్తూ యిలావచ్చాను." చేతిలోని పర్సు విలాసంగా వూపుతూ చిరునవ్వుతో పరిచయం చేసుకుంది కమల.

"నమస్కారం. రండి కూర్చోండి." అని ఆహ్వానించింది పద్మ. ఈమెనుగురించే నిన్న రాత్రి తనభర్త చెప్పాడు. పెదవులకిపూసిన లిప్ సిక్, గోళ్ళకిరంగు, ఎత్తుమడమలబూట్లూ యివన్నీ ఆమె అధునాతనత్వాన్ని కొట్టొచ్చినట్లు చెప్తున్నాయి. కమల కూర్చుంది.

"మంచినీళ్ళు కావాలా?"

"అక్కరలేదు. మీ రేంచదువుకున్నారు?"

"నే నాట్టేమీ చదువుకో లేదండి. మూడోఫారం వరకూ మా నాన్నగారే చెప్పారు."

"అల్లిక, కుట్టు—యీలాంటివి బాగా వచ్చునుకుంటా నే మీకు!"

"ఇంట్లో ఉత్తినే కూర్చోవటమెందుకని యిలాంటిపనులు చేస్తూవుంటాను."

"మీకు కాలక్షేపం కాకపోతే నేను చిన్న సలహా యిస్తాను. ఈవూళ్ళో స్త్రీల క్లబ్బుంది. అక్కడ స్త్రీలపురోభివృద్ధికి అవసరమైన విషయాలు చర్చిస్తూవుంటారు. మంచిపుస్తకాలున్నాయి. ఉత్సాహమిచ్చే ఆటలాడ వచ్చు. కావలసినంత కాలక్షేపం."

అసలు పద్మకి యీవిషయంచెప్పి ఆమెను సభ్యురాలిగా చేర్చాలనే ఉద్దేశంతోనే యిక్కడకు వచ్చింది కమల. లేకపోతే యిక్కడకువచ్చే వుద్దేశమే ఆమెకు లేదు.

"ఇక్కడేదో వ్యాసంగం వుందిగా. దీంతో కాలక్షేపం అవుతుందిలెండి." అంది పద్మ ఆ విషయం ముగించే ఉద్దేశంతో. కాని కమల తనపట్టు విడవలేదు.

"అక్కడకూడా సంసార స్త్రీలున్నారండీ వాళ్ళు అన్ని విషయాల గురించీ చర్చిస్తూ వుంటారు."

"ఏవిషయాలు చర్చిస్తూవుంటారు?"

"అల్లాఅడగండి చెప్తాను. తరతరాలుగా మనం దాస్యవృత్తికి బాగాఅలవాటు పడాం. పిల్లల్నికనే యంత్రాలమాదిరి పరిగణించబడాం. సంఘంలో మన అభిప్రాయాల్ని స్వేచ్ఛగా వెలిబుచ్చేఅవకాశం యివ్వబడక ఘోషాతెరల బురఖాలలో యిరికించబడ్డాం. మనజాతి— స్త్రీజాతి—పురుషులకంటె అన్ని రంగాలలో ముందంజ వేస్తుందని యీనాడు నిరూపించవలసివుంది. నేడు మనం కళ్ళుతెరచి యీసత్యాన్ని నిరూపించ ప్రయత్నిస్తున్నాం. ఉద్యోగాలలో ప్రథమస్థానం, నిర్మాణ కార్యక్రమాలలో ప్రముఖస్థానం మనం పొందుతున్నాం. అది పురుషపుంగవులకు తెలియజేయడం కూడా యీమహిళా సమాజ లక్ష్యం." ఉద్రేకంగా చెప్పుకు పోతున్న కమలకు ఫ్లాస్కులో మధుకోసం వుంచిన కాఫీని కప్పులో పోసి యిచ్చింది.

"అక్కర్లేదు, ఆఫీసునుంచి వచ్చేప్పుడు ఒకసారి క్లబ్బులో ఆగి తాగేవచ్చా."

"పరవాలేదు తాగండి" కమల తాపీగా కాఫీ త్రాగుతూ వుంటే పద్మ చెప్పడం మొదలు పెట్టింది.

"మీరు చాలా ఉద్రేకంగా మాట్లాడారు వదినెగారూ! మీ నేర్చిన విద్యకు తగిన విజ్ఞానం వుంది మీలో."

తన గొప్పతనాన్ని పద్మ గ్రహించినందుకు కమల చాలా మురిసింది. మరల చెప్పింది పద్మ.

"కాని యింట గెలవందే రచ్చ గెలవలేరనీ, ప్రకృతికి పర్యాయపదాలు స్త్రీ, పురుషులని, పురుషుల ఆసరా నే స్త్రీలు అన్ని రంగాలలోనూ ఎక్కువ అభివృద్ధి చూపగలరని మీ రెందుకు గ్రహించలేకపోయారో వింతగా వుంది. నీటిని విడిచి చేపలు జీవిస్తాయా వదినెగారూ? మనం దేశౌన్నత్యానికి శ్రమించడానికి క్లబ్బులు, ఉపన్యాసాల పరిశ్రమించ నక్కరలేదు. ఇంట్లోవుండి అంతకన్నా ఎక్కువ చెయ్యగలమని నాచిన్న మనసుకుతోస్తోంది. నేను రాలేనందుకు క్షమించండి" కమలకి ఉక్రోషం, కోపం ఉక్కిరిబిక్కిరి చేసేటంతగా వచ్చాయి.

"అవును నేననుకున్నది నిజం. పాపం. నువ్వు పల్లెటూరినుంచి వచ్చావు. అలాటి వాళ్ళకి నమ్మకాలమౌఢత్వం ఎక్కువ. కాని పద్మా! నువ్వు మనక్లబ్బులో చేరేందుకిష్టపడకపోవటం మా అదృష్టం—వస్తా."

"బొట్టుంచుకునివెళ్ళండి వదినగారూ" అనే పద్మమాటలు వినిపించుకోక విసురుగా వెళ్ళిపోయింది కమల.

*    *    *

మూడుగంటలకు కాఫీకి పిలవడానికి సూర్యనారాయణ దగ్గరకువచ్చాడు మధు. కాఫీకి కలిసివెళ్ళడం వారి దైనిక చర్యలలో ఒకటి.

"రావోయ్! కాఫీకి పోదాము - అదేమిటి? కళ్ళంత ఎర్రగా వున్నాయి?" అందో లనతో సూర్యనారాయణ నుదుటిమీద చేయివేసి చూశాడు మధు. కణతలదురుతున్నాయ్.

"అబ్బ! జ్వరంగా వుంది. చెప్పేసి యింటికివెళ్ళి పోరాదూ?"

"మరేం ఫరవాలేదు. ఇందొకరెండుగంటలుండి కలిసే పోదాం." చిరునవ్వుతో అన్నాడు సూర్యనారాయణ. బంట్రోతుకి ఫ్లాస్కు యిచ్చి కాఫీ ఆఫీసుకి తెప్పించాడు మధు. సాయంత్రం నాలుగంటలకి విషయం అధికారితో చెప్పి తనకు కూడా అనుమతి తీసుకుని సూర్యనారాయణతో యింటికి బయలుదేరాడు మధు. తనయింటి సమీపాన్నే తెలిసిన డాక్టరుకు చూపి మందు తీసుకున్నాడు.

"కొంచెంసేపు మాయింట్లో విశ్రాంతి తీసుకుని వెళ్ళరాదూ?" అప్పుడు సూర్యనారాయణ యింటికి వెళ్తే పరిచర్య చేసేవారుకాని, కులాసాగా కబుర్లు చెప్పేవారుగాని ఎవరూ వుండరని యిరువురకూ తెలుసు. మాట్లాడకుండా మధు ననుసరించాడు సూర్యనారాయణ. గేటు తెరచుకొని లోపల ప్రవేశించారు మిత్రులిద్దరూ.

"ఏవో పూలమొక్కలు వేశావే?"

"నేను కాదులే. ఇంటివారి పిల్లల సరదా అది." తలుపులు తెరిచేవున్నాయి. దొడ్లో ఏవోమాటలు వినపడుతున్నాయి.

"ఏమయ్యా! మధూ! ఇలంతా బాగా అలంకరించిందే మా చెల్లాయి! గుమ్మాలకి అల్లిక తెరలు, టేబుల్ క్లాత్ కవర్ లేసు-ఎప్పుడైనా నీవు స్తకాలు, అలా అమరికగా షెల్ఫ్ లో పెట్టుకున్నావూ?-చక్కని పద్ధతి వుందిప్పుడు గదికి. నిజంగా, యింతఅందంగా, శుభ్రంగా వుంచినందుకు మా చెల్లాయి నభినందించాలి."

"ఆ! ఎవరైనా చేస్తారీ మాత్రం పని" చొక్కా కొంకికి తగిలిస్తూ నవ్వుతూ అన్నాడు మధు.

"షిన్నీ! పిన్నీ! నా మడిలో మొక్కలొచ్చేశాయి! లలితక్క మడి యింకా కాళీ

## ★ స్వర్గసీమ ★

గానే వుంది. చూశావా?"

"అల్లరి వెధవా! ఇప్పుడంటే పిన్ని వనకాల అస్తమానం తిరుగుతున్నావుకాని ఇదివరకు దొడిముఖం చూసేవాడవా" పిన్నొచ్చి నీ అల్లరి కట్టించింది. దొడ్డిని కలకలలాడించింది." అది ఇల్లుగలావిడ కంఠం.

"మధు బాబాయి వచ్చేశాడు పిన్నీ!— ఓహో! బాబాయ్! నా మడిలోనే సుందర మొక్కలొచ్చేశాయి. చూశావా?" ఉత్సాహంతో గదిలోవున్న మధును దొడ్లోనుంచే కేక వేశాడు కుర్రాడు.

"రైటో! అయితే లలితక్కని లేవిడీ కొట్టు!" అంటూ దొడ్లోకి వెళ్ళాడు.

వాలుకుర్చీలో శయనించి కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్నాడు సూర్యనారాయణ. మానవ జీవితానికి ఇంతకంటె తృప్తేమున్నది! ఇరుగు పొరుగులకుకూడా విలువ కనిపించిందతని భార్యలో. మధు ధన్యుడు.

"కాఫీ ఇదుగోనండి." కళ్ళు తెరిచేసరికి ఎదురుగా పదేళ్ళ బాలిక కాఫీ కప్పులతో నిలబడివుంది.

"నీ పేరేమిటమ్మా! పాపా!" కాఫీ కప్పు అందుకుంటూ అడిగాడు.

"లలిత" తలవంచుకుని సిగ్గుపడుతూ జవాబు చెప్పింది.

"పూల మొక్కలు బాగా వేశావే!"

"అక్కే! అంతా మా పిన్నే చేసుందండి. మా అక్క కేమీ రాదు—అందుకేగా అల్లిక, అవీ నేర్పుతోంది పిన్ని" పిపింద్రీలా దొడ్లోంచి పరుగున వచ్చిన సుందరం అన్నాడు. నాలిక బయటికిపెట్టి వెక్కిరించింది సుందరాన్ని లలిత. సుందరం మళ్ళీ వెక్కిరించాడు. సూర్యనారాయణనవ్వాడు.

"మీ పిన్ని పిలుస్తోంది వెళ్ళండి" అంటూ వచ్చాడు మధు.

"నీ కాఫీ, చల్లారిపోతోంది బాబాయి. అక్క యిందాకనగా తెచ్చిపెట్టింది టేబులుమీద." మధు కాఫీ తీసుకున్నాడు. పిల్లలిద్దరూ లోపలికి వెళ్లారు. కిటికీలోనుంచి పిల్లగాలి వచ్చి చక్కిలిగింతలు పెడుతోంది.

"మధూ! ఒకసారి నాతో" సంఘంలో స్త్రీ మనుగడను గురించి మాట్లాడావు గుర్తుందా? అప్పుడు నాకు నీపై కొంచెం కోపం వచ్చినమాట వాస్తవం. కాని అప్పటి నీ భావాలు రూపం ధరించి నీ భార్యగా వచ్చాయని తోస్తోంది. ఒంట్లో జ్వర తీవ్రత హెచ్చుగా వున్నా, నీయింటి పరిసరాలు ఆహ్లాదం కలుగజేశాయి. చీకటి పడుతూ వుంది. వస్తామధూ". కుర్చీలోంచిలేస్తూ అన్నాడు సూర్యనారాయణ.

"నేనుకూడా వస్తున్నానుండు. నువ్వొక్కడివే ఏం వెళ్తావ్." చొక్కా వేసుకుంటూ అన్నాడు మధు.

రిక్షాదిగి సూర్యనారాయణ యింటిలో అడుగుపెట్టారిద్దరూ. కమల యింకా రాలేదు. జీతగాళ్ళకి వదలబడిన పాపాయి ఉయ్యాలలో ఆడుకుంటున్నాడు మధు యిల్లు చూసినమీదట యీ వాతావరణం నచ్చలేదు సూర్యనారాయణకి. కాంతిలోంచి కటిక చీకటిలోకి వస్తున్నట్లు బాధపడ్డాడు.

"ఇక నువ్వెళ్ళు మధూ!"

"నాగురించి నీకు శ్రమయిస్తున్నాను."

"మందుతీసుకో. రేపు ప్రొద్దుట మళ్ళీ వస్తాను. ఆఫీసుకి వెళ్ళేప్పుడు మళ్ళీమందు తెస్తాను"

"మరేం పరవాలేదు తోటివారికి ఉపయోగంకాని జీవితం వ్యర్థం. మంచిపనులు చేసే ఆలోచనలు, అవకాశాలు మనుషులకు తక్కువ. కనీసం నన్నీ మంచి పనైనా చెయ్యనియ్యి. సుఖంగా నిద్రపో. కాయానికి, హృదయానికి పరిపూర్తి విశ్రాంతి నియ్యి. వస్తా."

సూర్యనారాయణ నిద్రపోదామని ప్రయత్నించాడు. జ్వరతీవ్రత, మనోవైకల్యం నిద్రను దరిజేరనీయలేదు. చదువనేది విజ్ఞానం బుద్ధివికాసంకోసం వుద్దేశించబడింది. కాని తను బాగా చదువుకున్నవాడు! కమలకూడా చదువుకున్నది. తమ యిరువురికీమధ్య తగవులెందుకు రావాలి? స్వతంత్రభావాలిద్దరికీ వుండడమే దీనికి కారణం. పరాకాష్ఠనందుకున్న శాస్త్రవిజ్ఞానాన్ని ప్రాక్పశ్చిమదేశల ప్రాముఖ్యత వహించిన మానిసులమాదిరే తమ దంపతుల విద్య దుర్వినియోగమవుతూ వుంది. బాధ్యతా నిర్వహణం అపసవ్యమాతూవుంది. సంస్కరణాభిలాషులనుకోవటంవల్ల తమ చదువు తమకు తమ సంస్కృతిని తెచ్చిపెట్టిందనుకోవటంచేత, ఏఒక్కరి కించి తిరస్కృతి మరొకరికి సహ్యంగా వుండటంలేదు. వేత్తలనే దురహంకారం తమ నావహించింది. అందువల్లనే ఒకరిపొడ మరొకరికి కిట్టటంలేదు—

మధు సంసారం అంతసౌఖ్యంగా సాగిపోతూవున్నదెందువల్ల? పద్మ చదువు మితిమీరలేదు. సాంసారిక జీవితానికి కావలసిన విద్య పద్మకున్నది. అందువల్లనే పద్మని చూడకనే అచ్చట ప్రతివస్తువులో పద్మని కనగలిగాడు. అన్నిటినీ మించి సంసార నిర్వహణకు దంపతులిద్దరూ ఒకరినొకరర్థంచేసుకుని మసలాలని మధు, పద్మలకు తెలుసు. పోనీ తను విద్యావంతుడు కాకపోయినా బాగుండేది. కమలమాట కెదురుచెప్పక హాయిగా కాలం గడిపేవారు—భారత సతికి ఆనాదినుండీ ఉత్తమ ఖ్యాతి గడించినదామె సౌశీల్యమేగా. గోమాత తన క్షీరాన్నిచ్చి మనల్ని సంతృప్తుల్ని జేస్తే, ఆస్వార్థరహిత జీవితానికేగా మనం ప్రత్యేక గౌరవాన్నిచ్చాము. చిరకాలంనుంచి భారత సంఘంలో స్త్రీకిగల విశిష్టస్థానమదే. కమల అమాయకురాలు. ఇవన్నీ చెపితే వినదు. కుపితురాలౌతుంది. తనకూ కోపం వస్తుంది. కోపం మనోదౌర్బల్యానికి చిహ్నం—తన సంసారం ఎప్పటికి బాగుపడుతుంది? భార్యాభర్తలు పోరును త్యజించి లాభం పొందేదెప్పుడు? పసిపిల్లవాడు బాబు భవిష్యత్తు నలిగిపోదా తమ కలహాలమధ్య?— ఈ ఆలోచనలతో సూర్యనారాయణకు నిద్ర పట్టింది.

చల్లని కరస్పర్శతో సూర్యనారాయణకు మెలకువ వచ్చింది ఉదయం. నుదుటిమీద చేయివేసి చూస్తోంది కమల.

"ఎలా వుందండీ యిప్పుడు?"

"పరవాలేదు. తగ్గిపోయింది"

"లేవండి. వెంకాయమ్మగారు వేడినీళ్ళు తెచ్చారు. ముఖం కడుగుదురుగాని"

"దొడో భర్త ముఖం కడుగుకుంటూ వుంటే ప్రక్కనే కూర్చుంది కమల.

"రాత్రినే వచ్చేప్పటికి మీరు నిద్ర


పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond Jubilee 1898 1958
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్.
మదరాసు-17.

పోతున్నారు. ఒళ్ళు సలసలకాగుతూ వుంది. నాకు భయంవేసి డాక్టరు దగ్గరకు బయలు దేరబోయాను. మీరు మందు తెచ్చుకున్నారని అతనికి ముఖం తుడుచుకోవటానికి తువ్వాలందించింది. వంటయింట్లో పీటవేసింది. సూర్యనారాయణ కూర్చున్నాడు. వంటావిడ యిద్దరికీ కాఫీ తెచ్చియిచ్చింది.

"ఇవేళ నేను కూడా సెలవు పెట్టేస్తాను. సాయంత్రం ఒకసారి క్లబ్బుకి వెళ్ళొస్తాను."

"నిన్న ఆఫీసునుంచి నన్ను వాళ్ళ యింటికి తీసుకువెళ్లాడు మధు."

పద్మ ప్రసక్తి తెస్తాడని కమల గ్రహించింది.

"విద్య అనేది ఆడదానికి కాని, మగవానికి కాని ఎంతవరకూ అవసరమో ఆ వాతావరణం తెలిపింది."

మీకు జ్వరంలో కూడా యీ పైత్యం పోలేదు. మధు మిమ్మల్ని డాక్టరుకు చూపి యింటికి తీసుకువచ్చినందుకు చాలా కృతజ్ఞురాల్ని. కాని యిలా మీ చెవికొరికి, తన భార్య గొప్పతనాన్ని డప్పుకొట్టి, గృహచ్ఛిద్రాల్ని కల్పించే బాధ్యత తీసుకోవటం నేను సహించను."

వారిస్తూ అన్నాడు సూర్యనారాయణ.

"కమలా! మధు నాకేమీ చెప్పలేదు. ఈ ప్రసక్తి ఎప్పుడు లేదు. మధు సంసారం బాగున్నదనే కళ్ళు కొలదీ నువ్వే అతన్ని అలా అంటున్నావు. ఈసుతో మనసు కలుషితంచేసుకోవద్దు. భగవంతుడు మనసులిచ్చినదందుకు కాదు. కత్తితో కంఠులు కోస్తారు కాని కంతాలు కొయ్యరు—మధుతో మనకు స్నేహం లేనప్పట్నుంచి యీ ఛిద్రాలు మనకూ సంభవిస్తున్నాయి. ఏమిటి? నీతోటి మహిళలకి నువ్విచ్చే సందేశం. నీ నేర్చిన విద్యతో గృహంలో ప్రశాంతత కల్పించలేక పోతున్నావు. బహుశ హృదయాలవ్యధ నువ్వు బాపగలవా? నీ నెత్తిమీద బూజు దులుపుకో. ఎదటి వాళ్ళని నిర్మలులుగా చేద్దుగాని— ముందర నువ్వు చీకటిలోవున్నావని గుర్తించు తదితరులని వెలుతురులోకి తే ప్రయత్నిద్దుగాని. నీచేతి మకిలి తొలగించుకోకుండా బాబుని శుభ్రపరుచగలవా?"

"జ్వరంతో పాటు విషంకూడా మీ తలకెక్కింది. నాకు మీరంటే ఎంత ప్రేమో, మీకు నేనంటే అంత వికారం. నా సదాశయాల్నర్థం చేసుకోలేని సంకుచితం మీ హృదయం—నేను యివేళ మధును కనుక్కుంటాను. అతనికి ఘాటైన హెచ్చరిక నిస్తాను. శాశ్వతంగా అతను మన జోలికి రాకుండా తెగతెంపులు చేసాను."

"కమలా!" తలపట్టుకుని గట్టిగా అరిచాడు సూర్యనారాయణ. అతని కళ్ళు నిప్పులు కురుస్తున్నాయి.

"బాబుగారికి ఒంట్లో బాగులేదు. మీరు కొంచెం వూరుకోరాదా అమ్మాయి?" అంది వెంకాయమ్మగారు.

గోడ నూతగొని లేచాడు సూర్యనారాయణ. మెల్లగా చెప్పాడు. "కమలా! నిన్న రాత్రి మన సంసారంగురించి ఒక నిర్ణయానికి రావడంచేత యిప్పుడు నీకు మెల్లగా హితవు చెపుతున్నాను."

"లేకపోతే—"

"మధును నువ్విప్పుడన్న మాటలకు నిన్నేమైనా చేసేవాణ్ణి...మళ్ళీ చెపుతున్నాను కమలా! దురహంకారంతో మనం చేసే పని పలికే పలుకు సత్ఫలితాన్నీయవని."

కమలకి ఏడుపు ముంచుకొచ్చింది. ఉయ్యాలలో బాబు ఏడ్పు విని ఎంకాయమ్మగారు బయటికి వెళ్ళింది. జాలిగా అన్నాడు సూర్యనారాయణ.

"నాకు మాత్రం కోపమా! కమలా నీ పైన?—స్త్రీ రెండు వింతశక్తుల సమ్మేళనం. రక్కసులను క్కడగించిన పరాశక్తి. మానుల మోహింప జేసిన మత్తకాశిని. పరపురుషుల పట్ల మొదటిది నాపట్ల రెండవది చెలుతాయి నీలో. అనునయించే ఉద్దేశంతో ప్రేమగా మాట్లాడాడు. ఇది అవకాశంగా తీసుకుంది కమల.

"అయిందా? ఇంకా చెప్పేదేమైనా వుందా?"

"ఉంది. ఇంకా కొంచెం వుంది. పురుషుడు చేసే పని స్త్రీ ఎందుకు చేయకూడదని మీ నినాదం. అంతే కదూ! దానికొకటే సమాధానం. సృష్టి. విపులంగా చెప్పాలంటే-గాడిద చాకలి బట్టల మూటలు భరించడానికే పనికి వస్తుంది. కాని దొంగల తోలడానికి కాదు. కుక్క దొంగల తోలడాని కక్కరకు వస్తుంది కాని మూటల మోతకు కాదు. సంసారంలో సంఘంలో పురుషుడు స్త్రీ-వీరి బాధ్యతలకుగల భేదమిదే.

"చాలా సంతోషం. మీ వంటి విజ్ఞాని, నాకు పతిఅయినందుకు లోకం గొప్పగౌరవమిస్తుంది."

"గౌరవం కొనుక్కుంటే వచ్చేదికాదు. సత్కార్యసిద్ధి."

"ఎంత అన్యాయమీకు-ఎంతద్వేషం-ఎంత అసహ్యం? ఫరవాలేదు. ఈ భాగోతం యింట్లో ఆడటంతో సరిపెట్టారు. వీధుల్లో ఆడితే వీపు సంబరంచేసేవారు."

"సత్కార్యం సత్వరఫలితాన్నీయదు. ఏసుక్రీస్తును మొదట గేలిచేయలా! సోక్రటీసు కాంతవర్తనని, అతనిభార్య, తదితరులు అర్థంచేసుకోగలిగారా? నువ్వుకూడా అంతే. చేతులు కాలితేగాని నిప్పునుపయోగించే పద్ధతి నీకు తెలియదు. నిన్నొక పురుగులా చూస్తే అప్పుడు తెలిసివస్తుంది—ఫో అవతలకి" వేదనతో, విసుగుతో మంచం మీద వాలాడు. ఆ వేశం, అధిక ప్రసంగంవల్ల జ్వరం తీవ్రమయ్యింది. శిరోవేదన భరించలేనంతగా వుందతనికి. కమల ఆఫీసుకి వెళ్లిపోయింది. ఉదయం మధు రాలేదు. సూర్యనారాయణ మందు తెచ్చేందు కెవర్నీ పంపలేదు.

క్లబ్బులో కార్యనిర్వాహకవర్గ కమిటీ ఎన్నికలలో ఆ సాయంత్రం కమల ఓడిపోయింది. ఆమెను పరాభవించాలని తరచు ఆమె దురుసునోటివాతబడే తదితరులు చేసిన పని అది. ఉడుకుబోతుతనం, ఉక్రోషంతో యింటికి వచ్చేసింది కమల. ఇంటివద్ద సూర్యనారాయణ ఆమెను పలుకరించలేదు. రాత్రి నిద్రపట్టలేదు కమలకి- తన కిప్పుడు యింటా బయటా నిరాదరణ, తిరస్కృతి ప్రాప్తమయ్యాయి. నిజానికి తన ఆదర్శాలు, ఆశయాలు—అన్నిటికి వంత పాడి, తనవల్ల లాభాలు పొందినవాళ్లే తన నపజయంపాలు చేశారీవేళ.

పాపాయి ఏడ్పు మొదలుపెట్టాడు. తీసుకొచ్చి పక్కలో పడుకోబెట్టుకుంది—తన భర్తకూడా తననెందుకర్థం చేసుకోలేకపోతున్నాడు. చదువుకున్నవాడని తను చాలా సంబరపడిందే. మొదట్లో తనభావాల పట్ల అంగీకృతి చూపేవాడే! ఇప్పటిమార్పుకి మధు కాదా కారణం! తనంటే ప్రతీవాళ్లూ గిట్టా రెందుకీరోజు? ఎక్కడుంది లోపం? ఎవరిలోవుంది.

తెల్లవారి సూర్యనారాయణ లేచి కాలకృత్యాలు తీర్చుకోటానికి దొడ్లోకి వెడుతూండగా, హృదయానికి హత్తుకొని బాబుకి పాలుపడుతూంది కమల. ఇదొక కొత్తవిషయం ఆయింట్లో.

(47-వ పేజీ చూడండి)

FIL
నాజిల్సు—ఎలిమెంట్లు
ఐ. ఏ. ఇ. సి. వారి ఆధ్వర్యంలో
ఇండియాలో తయారవుతున్నవి.
పెర్కిన్సు నాజిల్సు
పెట్టరు నాజిల్సు
పెట్టరు — ఇమాసీ—
యాన్మారు ఇంజన్లకు
ఎలిమెంట్లు
ప్రస్తుతం స్టాకునుండి దొరకును.
సబ్-ఏజెంట్లు :
తాతా — ప్రభాత
గవర్నరుపేట : విజయవాడ-2.
మా ప్రతినిధులు :
శ్రీ కె. ఆనందరావు, కాకినాడ.
శ్రీ S. K. రంగారావు, విజయనగరం.

# స్వర్గసీమ

(43 వ పేజీ తరువాయి)

"ఇవాళనుంచి బాబుకి పోసేపాలు వంట బట్టతాయి కమలా." నవ్వుతూ అన్నాడు సూర్యనారాయణ.

"ఏం."

"ఇన్నాళ్ళనుంచి వాడి ఒంటికి ఒట్టి పాలబలమే యిస్తున్నాం. ఇవేళనుంచి, తల్లి ప్రేమబలంకూడా యిస్తున్నాం—అందు చేత."

సమాధానం చెప్పకుండా చిరునవ్వు నవ్వింది కమల.

ముఖం కడుక్కునివచ్చాక సూర్యనారాయణ ఒంటిమీద చేయివేసి జ్వరంలేదనీ తెలుసుకుంది కమల.

"ఈరోజు పథ్యం తినొచ్చాండి డాక్టరుగారూ?" అన్నాడు సూర్యనారాయణ.

ఇలాంటి ఛలోక్తి వారిద్దరి జీవితాల్లోనూ క్రొత్తే. అందువల్ల 'ఎలా అన్నానా' అని సూర్యనారాయణ, 'ఎంతబాగా అన్నారు' అని కమల వింతపడ్డారు.

మహిళా సమాజంలో నిన్న జరిగిన ఎన్నిక చెప్పింది కమల

"ఇప్పుడు చూశావా? నువ్వుయింట గెలవ లేకపోయి—రచ్చ వోడిపోయావు. అంతే కమలా! నీ అవసరం వున్నంత కాలం నువ్వంటే ప్రేమ చూపాగు. ఈపాటికి నీనోటి దురుసు తనం సహించలేక యిలా చేసి వుండవచ్చు నీలో కూడా లోపం లేకపోలేదు. నీకుమాత్రం పదవీ వ్యామోహం లేదూ!—నేనిలా అంటున్నానని బాధపడకు. సంఘం అన్నప్పుడు యిటువంటి సంధివాలు సహజమే

కమల మౌనంగా బాబును నిద్రపుచ్చడానికి తీసుకు వెళ్ళింది.

ఆ రోజుకూడా సూర్యనారాయణ సెలవు పెట్టాడు. సాయంత్రం కమల ఆఫీసునుండి విచారంగా వచ్చింది, వస్తూనే సూర్యనారాయణ వైపు తీవ్రంగా చూసింది.

"నేనూరికే అన్నానా! మగవాళ్ళు నీచులని"

"ఏం? ఏం జరిగిందేమిటి?" అడిగాడు సూర్యనారాయణ

"జరగాల్సిందే జరిగింది. వెధవ! నన్ను చూసేవా ఆధునిక అలంకారం, వేషం చూస్తే వాడికెలాగో వుందట వాడి అనుమానం అబద్ధం కాకపోతే .." వెక్కి ఏడుస్తూ చెప్పింది కమల "నాకభ్యంతరం లేకపోతే"

"అభ్యంతరం లేకపోతే?" ఆతురతగా అడిగాడు సూర్యనారాయణ.

"అంతే. మిగతా మాటలు నోటివెంబడి రాకుండా చేతిలోవున్న ఫైలు పుచ్చుకుని ముఖానకొట్టి—'ఓరిజంతువా! నీకంటె అందమైన వారే నాభర్త, ఆయన చాలా ఉత్తముడు, యింకో మారిలా వేలావంటే-యిప్పుడు చేతిలో ఫైలు పడిందికాని, ఎడమకాలి చెప్పు నీముఖాన్ని ముద్దెట్టుకుంటుంది జాగ్రత్త" అని చెప్పవచ్చేశాను"

సూర్యనారాయణ పొట్టచెక్కలయ్యేట్టు పకపకా నవ్వుతున్నాడు.

"ఎందుకండి అంతనవ్వు మీమగవాళ్లె ప్రతాపానికి."

"కాదు కమలా! బుద్ధిబాగానే చెప్పావు కాని, నీ ఆదర్శాల ఆచరణ పరిణామాలు ఒక్కొక్కటే నీ అనుభవంలోకి ఎలా వచ్చాయో చూసి నాకు నవ్వొచ్చింది. అందరు పురుషుల్నీ దూషించావు నీ భర్తకూడా మగవాడే. మధూ మగవాడేగా."

"మధు. గొప్పకబురు చెప్పేమధు ఏమంటాడు దీనికి?" తిరస్కారంతో అడిగింది కమల.

"పోనీలే కాని, మధుకి ఒంట్లో బాగుండ లేదని విన్నాను ఒకసారి వెళ్లి చూసిరాద్దూ, నాకోపిక లేదు."

"వెళ్తాను, వెళ్తాను. వెళ్లి యీ విషయం చెప్పి తలవంచుకునేట్టు చేస్తాను" అంటూ విసురుగావెళ్లి పోయిందికమల. విస్తుపోయినిలబడిపోయాడు సూర్యనారాయణ.

మధు యింటి మెట్లెక్కుతూన్న కమల లోపలమాటలు వినే స్త్రీ సహజమైన కుతూహలంతో నిలబడిపోయింది

"ఏమండీ! కాస్త కాఫీతాగండీ!"

"నాకొద్దు పద్మా! నాకు కాఫీ హితవు లేదు. నన్ను బలవంత పెటకు"

"ఎలాగండీ మరి? ఏం తీసుకోకపోతే నీరసం వస్తుంది?"

"ఏమిటి బాబాయ్. పిన్నిని నా స్తమానం వేధిసావు పిన్ని కాఫీతాగమంటే తాగెయ్యాలంతే." సుందరం మాటలవి.

"ఓరి! వకాల్తానామా పుచ్చుకున్నావేమిట్రా మీ పిన్నిదగ్గర ఉండు మీ పిన్నిచేత రేపు నీకో సీసాడు ఆముదం పోయిస్తాను."

"లేకపోతే ఏమిటి? కాఫీతాగవు, బార్లీ తాగవు నీ మూలాన్ని మధ్యాహ్నం పిన్ని భోజనంకూడా సరిగ్గా చెయ్యలేదు తెలుసా? నాకు జ్వరమొస్తే పిన్ని యేంచెప్తే అది చేసేస్తాను" పద్మ వారిస్తున్నా సుందరం అనేశాడు

"ఏం పద్మా!" అన్నాడు మధు ఆశ్చర్యంగా.

"కాదు బాబాయ్. నీకలావుందని పిన్నికి అన్నం నోటికి వెళ్లలేదు" అంది లలిత.

"బాబాయ్! నే చెప్పేస్తున్నాను. నువ్వు పిన్ని చెప్పినట్లు చేయకపోతే—నేను, లలితక్కాకూడా భోజనం మానేస్తాం."

పద్మ,మధు పకాలున నవ్వారా మాటలకు. సుందరాన్ని దగ్గరకు తీసుకుని ప్రేమతో తల నిమిరింది పద్మ.

"సరే! తెండి కాఫీ! ముగ్గురూ కలిసి మెడలు వంచేశారు"

కమల ప్రాన్పడి నిలబడి పోయింది! పద్మకెంత ప్రేమ—మధంటే! మధు, సుందరం, లలిత—ఇందరి ప్రేమల్ని ఎలా చూరగొన్నది! పద్మకంటె తను చదివినదే! తనకందరితోనూ సంఘర్షణే!—ఇంక అక్కడ నిలబడక వెనుకకు తిరిగి వచ్చేసింది కమల. కమల మెట్లుదిగడం చూసిన లలిత యింట్లోకి వెళ్ళి మధుతో చెప్పింది.

"అయ్యో! ఎందుకొచ్చిందో! ఏం చెప్పకుండా వెళ్ళిపోయింది—సూర్యనారాయణ కెలావుందో. నే వెళ్ళి చూసివస్తాను పద్మా!"

"మీరా! ఇలావుండి ఎలా వెడతారండీ! నేనుకూడా వస్తాను. రిక్షాని పిలిపిద్దాం వుండండి"

మధు, పద్మలు సూర్యనారాయణయింట్లో అడుగిడేసరికి వాళ్ళకి కనిపించిన దృశ్యం—కమల కన్నీళ్ళతో సూర్యనారాయణ పాదాలకు నమస్కారం చేస్తోంది."

"ఏమిటోయ్ వంగి వంగి దణ్ణాలెట్టించుకుంటున్నావు?" అన్నాడు మధు.

"నిన్నటిదాకా నా మెడలు వంచింది. ఈ రోజు తనువంచుకుంది ఎప్పుడైనా ఆమె చెప్పినట్టువినే వాణ్ణే. నీలా కాఫీ తాగడానికి గడ్డంక్రింద బెల్లంముక్క పెట్టించుకునే వాణ్ణి కాదు" నవ్వుతూ అన్నాడు సూర్యనారాయణ. కమల పద్మనాహ్వానించింది

"పోనీలే బాబూ! మా అక్కగారు మా యింటికొచ్చి ఏమీ చెప్పకుండా తిరిగి వచ్చేస్తే హడలెత్తి పరుగెత్తుకొచ్చాం." అన్నాడు మధు అక్కడున్న కుర్చీలో కూర్చుంటూ.!

"మా జీవితాల్లో యీ రోజు నూతన పరిణామం వచ్చింది. మా కమలలో పూర్తి పరివర్తన వచ్చింది. మహిళా సమాజంనుండి నిన్ననే విడిపోయింది. ఇవేళ ఆఫీసరు ఏదో అన్నాట్ట.— వాడిముఖానొక ఫైలువిసిరి, వాడి ఉద్యోగం వాణ్ణే ఏడవమని చ్చేసింది."

"అదేం?" అన్నాడు మధు ఆశ్చర్యంగా.

"ఏముంది? నేనుసరిగా వుండటం లేదట, యిక్కడినుంచి యింట్లోవుండి నన్ను, వాళ్ళఅబ్బాయిని తనే స్వంతంగా సరిదిద్దుకుంటుందట." నవ్వుతూ అన్నాడు సూర్యనారాయణ.

"పోగురూ" అంది కమల సిగ్గుపడుతూ.

ఆ సిగ్గుపడేముఖం మధుకి చూపుతూ

## స్వర్గసీమ

"ఇదొక క్రొత్తదినం మా కమల జీవితంలో" అన్నాడు సూర్యనారాయణ. మధు నవ్వాడు.

"మొత్తానికి నువ్వు పరాజితుడవయ్యావు. అవునోయ్! నిజంగానే నీకీ మధ్యబొత్తిగా మంచీ చెడ్డా లేకుండావుంది. నీ కావిత పాఠాలు నేర్పాల్సిందే" అన్నాడు మధు.

"ఏమయితే నేం. మేమిప్పుడు పొందుతున్న సౌఖ్యము, మా చెల్లాయి పద్మ ప్రభావం. అందుచేత యీ విజయం పద్మదే. ఏదీ?" అన్నాడు సూర్యనారాయణ ముగ్గురికళ్ళూ పద్మకోసం వెదికాయి.

ఉయ్యాలలోవున్న బాబు నెత్తుకుని తానున్న హాలులోనికి అప్పుడే అడుగుపెడ్తూవుంది పద్మ.

"ఏం మధూ! అంతముచ్చటపడుతూ వుంది మా చెల్లాయి. ఓపాపాయిని కనరాదూ?" అన్నాడు సూర్యనారాయణ చిరునవ్వుతో.

"బాగుంది. నన్ను కనమంటావా ఏమిటి? ఆపని మాత్రం నావల్ల కాదుబాబూ!" అన్నాడు మధు. ★

## ★ సుబ్రావ్ ది గ్రేట్ ★

(30-వ పేజీ తరువాయి)

పరిస్థితికి దిగాలేమిటనుకుంటూ.

"శ్రీరామచంద్రా! నేనంటే అంత చాతగాని వాణ్ణన్నమాట మీ దృష్టిలో. మీరు నమ్మండి నమ్మకపోండి, యిదివరకు నాపేరులో వచ్చే రచనలన్నీ నేను వ్రాసినవి కావు, ఈమధ్య వస్తూన్నాయి చూశేరూ అవన్నీ మనవి" అని ఉన్నదున్నట్లు సూచించేరు సుబ్బారావుగారు చాలావరకు నిరాశ చెంది.

"ఒరేయ్ సుబ్బారావు నువ్వు చెప్పినా అవతలవాళ్లు నమ్మరు్దరా. అనవసరంగా యిలాంటి ప్రచారం చేసుకున్నావంటే అంతా నిన్ను 'ఫూల్' చేస్తారు" అన్నారంతా సుబ్బారావు మనస్సు బాధపడుతుందే అన్న విషయం గమనించకుండా.

సుబ్బారావుకి తలకొట్టేసినట్లయింది. తను ఎన్నివిధాల చెప్పినా మిత్రులు తోటివాళ్లు నమ్మేటట్టు లేరు. పైగా నేనిలా, నాపేరు గలవాడెవడో యింకోడు వ్రాస్తే అది నావని నేను చెప్పుకుంటున్నానని తెలిస్తే నిజంగా నన్నొక వెధవక్రిందకట్టే మాట తథ్యం. మావాడిలా చెప్పుకుంటున్నాడని వీళ్ళంతా కలసి పదిమందిలో అంటే వాళ్ళైనా "అన్నే యిదేం పని" అని అన్నా అనుకుంటారు. షేమ్, షేమ్ అనుకున్నాడు సుబ్బారావు మనసులో. 'సరే నిజం నిలకడమీద తెలుస్తుందిలే" అని నీరసంగా పలుకుతూ వాళ్ళను వదలి వెళ్లిపోయాడు సుబ్బారావు. "ముందు తెలియటంగాదయ్యా, మాకీవిషయం ఎప్పట్నించో తెలుసు" అన్నారు వెనక నుంచి నిర్లక్ష్యంగా అతన్ని బాధపెడుతూ.

నిజంగా సుబ్బారావుని చూస్తే అప్పుడు ఎవరికైనా జాలివేయక మానదు. అతను చేసిన తప్పేమిటి? తప్పంతా అతని మిత్రులదే. అంత తొందరగా నిర్ణయానికి రావటం తప్పు.

మనిషైనవాడెప్పుడూ ఒకే లాగుంటాడా? ఒకసారి జరిగిన దానికి, ఎప్పుడూ ఒకడిమీద అదే ఉద్దేశంతో ఉండటం మన సంకుచిత దృష్టికి తార్కాణమే అవుతుంది. సుబ్బారావిక తనజన్మలో వ్రాయలేడనుకోవటం నిశ్చయంగా పొరపాటే. 'ఓటమే గెలుపుకి మొదటిమెట్టు' అన్నారు పెద్దలు. సుబ్బారావు విషయంలో అచ్చం అంతే జరిగింది.

ఈ పరిస్థితి ఏర్పడినందుకు సుబ్బారావు చాలా దిగులు పడ్డాడు. పనిగట్టుకు వెళ్లి, యీ వ్రాసేది నేనేనయ్యా అని చెప్తున్నా వాళ్లు వినడంలేదే అనే బాధ ఎక్కువైంది. పైగా యీమధ్య పదిచోట్లకి వెళ్లి, "మొన్న నేను ఆగేయంలో వ్రాసినట్లు, యీ కథలో ఉదహరించినట్లు" అని చెప్పుకున్నాడూ కొనులోగూడా ప్రత్యేకంగా సందర్భం కల్పించి తన పత్రికా రచనల్లో, చాలా


మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు

తాతావారి
సుగంధిత కొబ్బరి తలనూనె
మరియు షాంపూ




ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.